# 27

# క్రీస్తు రక్తము

## ఎఫెసీయులకు 1:7-12

*"ఆయనయందు ఆయన రక్తము ద్వారా మనకు విమోచనము ..."*
*(ఎఫెసీయులకు 1:7).*

అమూల్యమైన యేసు యొక్క రక్తమును గూర్చి మనము ప్రత్యేకముగా ఆలోచించినప్పుడు, మనము "అతి పరిశుద్ధమైన" లేఖనములలోనికి ప్రవేశిస్తున్నామని మనకు తెలిసినందున. ఒక "పరిశుద్ధ ప్రశాంతము" మన హృదయములను కప్పును.

యేసు యొక్క రక్తము బైబిలు గ్రంథములో కేంద్ర విషయం! అయినప్పటికి, ప్రజలు నేడు ఆయన రక్తము అను అంశము చేత భయపెట్టబడియున్నారు. క్రైస్తవ్యమునకు క్రొత్త చిహ్నములు అవసరమని కొందరు ప్రకటిస్తున్నారు. అలాంటి దృష్టి దేవుని జ్ఞానమును మరియు వ్యక్తిత్వ లక్షణములను ఖండించును, అయితే దేవుడు మన రక్షణార్థం ఆయన కుమారుని రక్తమును ఎంచుకొన్నాడు! దేవుడు ఆయన గొఱ్ఱె పిల్లను చరిత్రయంతటికి కేంద్రంగా చేసాడు (ప్రకటన 13:8). మన పాపము దేవునిని ఎలాగు మిక్కిలిగా నొప్పించెనో సిలువయందు మనం చూడగలం; అలాగే దేవుడు మనలను ఎలాగు మిక్కిలిగా ప్రేమిస్తున్నాడో కూడా మనము ఆ సిలువయందు చూడగలం (యోహాను 3:16). పరలోకము యొక్క తత్వ జ్ఞానమునకు క్రీస్తు–కేంద్రముగా, సిలువ –కేంద్రముగా, మరియు రక్తము–కేంద్రముగా ఉంది.

### పాపము యొక్క అపరిమితత్వం

లేవీయకాండము కంటే బైబిలు నందు మరి ఏ పుస్తకమును ఎక్కువ హింసాత్మకముగా ఆధునిక మనుస్సుతో ఢీకొనడము లేదు. "ఈ పుస్తకము బైబిలులోనికి ఎలాగు వచ్చింది?" మనము ఆశ్చర్యపోదుము. మనము బైబిలు చదువునప్పుడు, సాధారణముగా మనము దానిని దాటివేస్తాం. ఎలాగైనా, ఇది చాలా ముఖ్యమైన బైబిలు పుస్తకం. మోషే ధర్మశాస్త్రములోని బలుల పద్ధతులను దేవుడు దీనిలో వివరించియున్నాడు. అది యాజకులతో, బలులతో మరియు రక్తముతో నిండియున్నది! దేవుడు, ధర్మశాస్త్ర గ్రంథమందు, పాపము అత్యధికమైన పాపముగా అగపడునట్లు బోధిస్తున్నాడు (రోమీయులకు 7:13). దేవుడు మరియు పాపం మిలితం కానేరవని స్పష్టముగా గుర్తిస్తుంది.

పాపము దేవునికి విరుద్ధమైనది. దానిని ఉపేక్షించలేం! ప్రతి పాపము మరియు పశ్చాత్తాపపడని ప్రతి పాపియు శిక్షింపబడును. ఒక దైవికమైన ఆదేశము చేత

కూడ పాపం విషయమై సాకులు చెప్పలేం - దేవుని యొక్క నీతి దానిని నిలువు చేయగలదు.

పాపపు ముల్లు అనగా మరణపు ముల్లు (1 కొరింథీయులకు 15:56). రక్తమును చిందించడం ద్వారా మాత్రమే పాపమునకు క్షమాపణ కలుగును. ధర్మశాస్త్రం క్రింద, జంతువుల యొక్క రక్తము పాప క్షమాపణకు అవసరమైయున్నది (హెబ్రీయులకు 9:22). ధర్మశాస్త్రము మనలను చివరి మరియు పరిపూర్ణ బలియైన క్రీస్తునొద్దకు నడిపించు బాలశిక్షకుడైయున్నది (గలతీయులకు 3:22-29; చూడు రోమీయులకు 15:4; 1 కొరింథీయులకు 10:11).

మోషే యొక్క బలియాగముల పద్దతి, దానిలోని కోడెల యొక్క, మరియు మేకల యొక్క రక్తము, పాపమును తొలగించలేక పోయినది (హెబ్రీయులకు 10:4). దానికి తోడుగా మానవుడు ధర్మశాస్త్రమును పూర్తిగా అనుసరించలేకున్నాడు (అపొస్తలుల కార్యములు 15:8-11), మరియు మానవుని యొక్క రక్తము కూడా మనుష్యుని దోషమునకు ప్రాయశ్చిత్తం చేయలేకున్నది. మానవుడు తనకొరకు తాను ఏమి చేసుకొనలేదో, దానిని దేవుడు అతని కొరకు చేసాడు. రాబర్ట్ కొల్‌మెన్ లేఖనములలో లెక్కించి రక్తమును గూర్చి 460, నిర్దిష్టమైన వాక్యాలను సూచించాడు.[1] మనలను విమోచించుటకు యేసు తన రక్తమును కార్చాడనునది క్రైస్తవ్యమునకు కేంద్రబిందువని లేఖనములను జాగ్రత్తగా చదివిన ఏ ఒక్కరు దాని వాస్తవమును కాదనలేరు. పరిశుద్ధాత్మ సాక్షమేమనగా, యేసు రక్తము "పరలోకమందు ఒక రక్తనిధిని" ఏర్పర్చింది, అది ఎల్లప్పుడు నిండియుంటుంది. లేఖనముల ప్రకారము యేసు మన పాపములకొరకు చనిపోయాడని పౌలు చెప్పాడు (1 కొరింథీయులకు 15:1-4).

పరిపూర్ణమైన యేసుని రక్తము మనలను సమాధానపర్చుచు (2 కొరింథీయులకు 5:14-21), మనలను కడిగివేయును (ప్రకటన 1:5; 7:14), విడుదల చేయును (ఎఫెసీయులకు 1:7; 1 పేతరు 1:18, 19), మనలను శుద్ధి చేయును (1 యోహాను 1:7), మనలను నీతిమంతులనుగా ఎంచును (రోమీయులకు 5:8, 9), మనలను పవిత్ర పరచును (హెబ్రీయులకు 10:10; 13:12), మనకు శాంతికరమై ఉండును (1 యోహాను 2:2), మనకు సమాధానమును యిచ్చును (ఎఫెసీయులకు 2:13-16; కొలస్సయులకు 1:20), మరియు సాతానును అధిగమించుటకు మనకు సామర్థ్యమిచ్చును (ప్రకటన 12:11). నిజమైన చారిత్రికమైన, పూర్తి మరియు చివరిదైన మన పాపములకు చెల్లించు వెల క్రీస్తు యొక్క రక్తమే. యోహానుతో కలసి మనము ఇలా చెప్పుదుము, "ఇదిగో లోక పాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల!" (యోహాను 1:29, 36).

## ఆయన రక్తము యొక్క శక్తి

*ఆయన రక్తము యొక్క శక్తి క్రొత్త ఒడంబడికతో సంబంధము కలిగియున్నదని మనము చూడవచ్చు* (లేక క్రొత్త నిబంధన; మత్తయి 26:26-28; 1 కొరింథీయులకు 11:25, 26; హెబ్రీయులకు 13:20). క్రొత్త నిబంధనలోని ప్రతి పదము క్రీస్తు రక్తములో ముంచబడినది. లేఖనములను నీవు చదివి మరియు క్రీస్తుని కనుగొనుటలో

తప్పిపోయిన యెడల, నీవు వాటిని సరిగా చదవడం లేదు. నేలనుండి హేబెలు రక్తము దేవునికి మొఱ్ఱపెట్టినది (ఆదికాండము 4:2–12; చూడు మత్తయి 23:35; లూకా 11:51). హేబెలు రక్తముకంటే యేసు రక్తము శ్రేష్ఠమైన విషయములను మాట్లాడుతుంది (హెబ్రీయులకు 12:24). రక్తం చెప్పునది "వినండి" (హెబ్రీయులకు 9:11–22)!

*క్రొత్త నిబంధన సంఘమును ఏర్పర్చడములో ఆయన రక్తము యొక్క శక్తిని చూడవచ్చు* (అపొస్తలుల కార్యములు 20:28; ఎఫెసీయులకు 5:25–28). అనేక లక్షల జంతువులను మరియు పక్షులను మోషే ధర్మశాస్త్రము క్రింద బలులుగా అర్పించబడినవి, కాని అప్పటికీ మానవుడు పాపపు ఊబిలోనే ఉన్నాడు. ఈ రోజు అలాంటి ఒక ధర్మశాస్త్రము క్రింద లేకుండుట నీకు సంతోషము కాదా? జంతువుల యొక్క రక్తము కేవలం కొంత సమయం మాత్రమే తీసుకొనగలదు, పాపములను ఒక సంవత్సరం ముందుకు దొర్లించును. క్రీస్తు యొక్క రక్తము ఒక మహిమ గలిగిన విషయమును తెచ్చినది – అదే సంఘము!

రక్తములో ప్రాణం ఉందని పాత నిబంధన చెప్పుచున్నది (లేవీయకాండము 17:11, 14). మన పాపములనుండి మనలను విడుదల చేయడానికి యేసు తన రక్తమును యిచ్చాడు (ప్రకటన 1:5). మనము నిత్యము ఆయనతో పాటు నిత్యత్వములో జీవించుటకు ఆయన భూమి మీద మన కొరకు మరణించాడు (1 థెస్సలొనీకయులకు 5:10).

ఏదైన ఒక వస్తువు యొక్క వెల దాని యొక్క విలువతో పాటు పెరుగును. తన సంఘము విలువైనదని యేసు ఆలోచించాడు, గనుక ఆయన తన సొంత రక్తముతోనే కొనుటకు ఇష్టపడ్డాడు (చూడు అపొస్తలుల కార్యములు 20:28). స్థానిక సంఘము, దాని లోపాలన్నిటితో, ఇప్పటికి భూమిమీద చాలా శక్తివంతమైన సమూహమైయున్నది! సంఘమును కనిష్ఠస్థాయికి తగ్గించుట రక్తమును అప్రతిష్ఠపాలు చేయుటయే.

*ఆయన రక్తములోని శక్తిని క్రొత్త నిబంధనలోని రాత్రి భోజనమునందు చూడవచ్చును* (అపొస్తలుల కార్యములు 2:42; 1 కొరింథీయులకు 10:16–21; 11:24–30). ఒకే మార్గమున్నది, ఒకే శరీరము (సంఘము), ఒక్క రొట్టె, ఒకే రక్తము, ఒకే రాత్రి భోజనము, మరియు ఒకే జీవితము ఉన్నది! ప్రభు రాత్రి భోజనము క్రీస్తు యొక్క మరణమును ఆయన తిరిగివచ్చునంత వరకు ప్రకటించును (1 కొరింథీయులకు 11:26).

*గొప్ప ఆజ్ఞవలనైన బాప్తిస్మమునందు ఆయన రక్తము యొక్క శక్తిని మనము చూడవచ్చును* (రోమీయులకు 6:1–5; గలతీయులకు 3:26, 27; కొలస్సయులకు 2:12). భూమి మీద ముగ్గురు సాక్షమిచ్చుచున్నారని యోహాను చెప్పుచున్నాడు – ఆత్మ, నీళ్ళు, మరియు రక్తము (1 యోహాను 5:3–8). బాప్తిస్మమునందు, పాపులు సిలువ యొక్క క్రీస్తును ధరించుకొనుచున్నారు. మనము పరలోకములోనికి ప్రవేశించుటకు హక్కును ఆయన రక్తము మనపై కుమ్మరిస్తుంది.

రక్తములేకుండా, బైబిలు లేకండా, సంఘము లేకుండా, ప్రభువు రాత్రి భోజనము లేకుండా మరియు బాప్తిస్మము లేకుండా రక్షణ పొందాలని లోకము కోరుకొంటున్నది.

ఇది దేవుని యొక్క ప్రణాళిక కాదు! మన రక్షణ యేసు రక్తము ద్వారా వచ్చును.

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*

సూచన

[1]Robert Colemen, "The Gospel of Blood" (http://www.preaching.com/preaching/pastissues/robertcoleman.htm; Internet; accessed 1 December 2006).